మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 29 డిసెంబరు 2023 పేజీలు 8

6 గ్యారెంటీలకు అర్హులు..

# దరఖాస్తులు చేసుకోవాలి

## జిల్లా నోడల్ అధికారి టి.కె. శ్రీదేవి





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అమలుచేయబోయే 6 గ్యారెంటీ స్కీవమ్‌లకు అర్హులైన ప్రజలు సకాలంలో దరఖాస్తు చేసుకోవలి సీనియర్ ఐఏయస్ అధికారిని జిల్లా నోడల్ అధికారి టి.కె. శ్రీదేవి సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారులు 6 గ్యారంటీలలో ఏది అవసరమో ఆ పథకం కింద లబ్ది పొందేందుకు దరఖాస్తులు సమర్పించుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా ప్రజా పాలన నోడల్ అధికారి, ఐఏఎస్ అధికారి, టి.కే.శ్రీదేవి తెలిపారు. గురువారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండలం, పెద్ద రేవల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుదారులతో ఆమె ముఖాముఖి మాట్లాడుతూ దరఖాస్తులను జాగ్రత్తగా నింపి సమర్పించాలని, ఒకవేళ దరఖాస్తులు నింపడంలో సమస్య ఉన్నట్లయితే ప్రభుత్వం తరపున గ్రామసభ నిర్వహించే చోటనే ఒకరిని సహాయం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో ఆయా గ్యారెంటీలకు సంబంధించిన లబ్ధి పొందేందుకు వివరాలు పొందుపరచడం జరిగిందని,లబ్ధిదారులు వాటిలో ఏది అవసరమో దానికి మాత్రమే టిక్ మార్క్ చేయడంతో పాటు, వివరాలను జాగ్రత్తగా నింపాలని సూచించారు. అవసరం లేకున్నా అన్ని పథకాలకు దరఖాస్తు లో నింపవద్దని చెప్పారు. ఇదివరకే పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు తిరిగి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదనిచెప్పారు. 500 రూపాయలకు

2లో

కల్తీ ఆహారం విక్రయిస్తే...

సూర్య కథనానికి స్పందన

# కఠిన చర్యలు

- పట్టణంలో ఆహార భద్రత అధికారుల తనిఖీలు
- ఆహార భద్రత అధికారి మనోజ్ కుమార్





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్తీ ఆహారం ప్రజల ప్రాణాలతో చెలగాటం అనే కథనం బుధవారం సూర్య దినపత్రికలో ప్రచురణ అయిన విషయం పాఠకులకు విధితమే. సూర్య కథనానికి స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు కల్వకుర్తి పట్టణంలోని పలు కిరాణా దుకాణాలు, హెూటల్లు, బిర్యానీ సెంటర్లపై గురువారం ఆహార భద్రత అధికారి మనోజ్ కుమార్ ఆయన బృందంతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఆయిల్, పిండి, రవ్వ, శాంపిల్స్ కిరాణా దుకాణాలలో సేకరించడం జరిగిందని తెలిపారు, హెూటల్లు, బిర్యాని సెంటర్ లలో చికెన్, రైస్, శాంపిల్స్

2లో



# అర్హులైన వారికీ ఆరు గ్యారేంటీలు

## - ప్రజాపాలనను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్, 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీ, ప్రతి మున్సిపాలిటీలలో నిర్వహిస్తుండగా మొదటి రోజైన గురువారం వనపర్తి పట్టణంలోని 14 వ వార్డు బ్రహ్మం గారి దేవాలయం, పెద్ద మందడి మండలంలోని పామిరెడ్డి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తో కలిసి పాల్గొన్నారు. శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28 నుంచి జనవరి, 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులను లబ్దిదారుల నుండి స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ గ్యరంటీలు పొందటానికి లబ్దిదారులు ఏ కార్యాలయానికి వెళ్ళవలసిన అవసరం లేదని, ఏ నాయకుని దగ్గర పైరవీ అవసరం లేదని, అధికారులే ప్రజల వద్దకు వచ్చి కౌంటర్లు తెరచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు లేని వారు ఆందోళన పడవలసిన అవసరం లేదని, ఒక తెల్ల కాగితం పై రాసి కొత్త తెల్ల రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. అంతకుముందు ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారుల తో కలసి ప్రజాపాలన గోడ పత్రికను ఆవిష్కరించారు.



# పార్టీలకతీతంగా పథకాలు

## - శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఆరు గ్యారంటీలు అందించడం జరుగుతుందనీ శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం నాగర్‌కర్నూల్ పట్టణంలోని 21వవార్డు న్యూటీచర్స్‌కాలనీ, నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి శ్రీపురం గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్థానిక ఆర్డీవో రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, ఎంపీడీవో కోటేశ్వర్‌లు ఆయా గ్రామసభల్లో ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 10 కౌంటర్లు ఏర్పాటు చేసి, ప్రజలందరికీ దరఖాస్తు ఫారంలను అందజేశారు. ఇతరత్రా సమస్యల దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఆర్డీఓ రామ్ రెడ్డి, నాగర్‌కర్నూల్ తహసిల్దార్ చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్‌ఇంచార్జ్ కమిషనర్ యాదయ్య, 21వ వార్డు కౌన్సిలర్ గీతారాణి హరిహరన్ రెడ్డి, తూడు కుర్తి సర్పంచ్ నిర్మలమ్మ ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, శ్రీపురం సర్పంచ్ మైనిగాని నిరంజన్, వార్డుసభ్యులు గంధంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు

## - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రవి నాయక్

**దేవరకద్ర మేజర్‌న్యూస్:** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మండలం డోకూరు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జి.రవినాయక్. ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డిలు కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తక్షణమే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా సౌకర్యం పెంపు పథకాలు అమలు చేయడం జరిగిందని, తక్కిన గ్యారంటీల అమలకు ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని తెలిపారు. గ్రామసభలో ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేసి దరఖాస్తు తీసుకుంటున్నామని, ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు చొప్పున తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందని అయితే ఒకటికి మించి దరఖాస్తు ఇచ్చినప్పటికీ అధికారులు దరఖాస్తులు స్వీకరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
29 డిసెంబరు 2023

## దరఖాస్తులు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్యాస్ సిలిండర్ కావాలనుకున్న వారు గ్యాస్ సిలిండర్ కనెక్షన్ నంబర్ ,తదితర వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. గ్రామసభలలో ప్రజల అవసరాలను బట్టి దరఖాస్తులు సమర్పించేందుకు వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ,అలాగే టెంట్,తగు నీరు,ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాపాలన గ్రామసభకు వచ్చిన లబ్ధిదారులతో మాట్లాడుతూ గ్రామ సభకు రావడానికి గల కారణాలను, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, బాలానగర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ దేవేందర్ ,స్థానిక సర్పంచ్ నర్మద తదితరులు ఉన్నారు.

## కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



తీసుకోవడం జరిగిందని ఆహార భద్రత అధికారి మనోజ్ కుమార్ వివరించారు, తీసుకున్న శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని, 14 నుండి 20 రోజులలో రిపోర్టు వస్తుందని వచ్చిన రిపోర్ట్ ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మనోజ్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బిర్యాని సెంటర్లు, రెస్టారెంట్లు, హోటల్లు, ఫ్రైడ్ రైస్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లో, ఆహార విక్రయించే ప్రతి సెంటర్లో నాణ్యత, పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు, ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలు వాడకూడదన్నారు, కల్తీ ఆహారం, అపరిశుభ్రతతో ఉన్న ఆహార సెంటర్లపై కఠిన చర్యలతో పాటు బారి జరిమానా వేయడం జరుగుతుందన్నారు, కల్తీ ఆహారం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేదిలేదన్నారు, ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, ఆయన వెంట సిబ్బంది వాజిత్ ఉన్నారు.

## అర్హులైన వారికీ ఆరు గ్యారేంటీలు

(మొదటి పేజీ తరువాయి)

పామిరెడ్డిపల్లిలోపారిశుధ్య కార్మికులు శాసనసభ్యులుశాలువాలతో సత్కరించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డులు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు జత చేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డి.ఎఫ్. ఒ నవీన్ రెడ్డి, పి.డి. డి.ఆర్.డి. ఒ నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, 14వ వార్డు సభ్యులు పి. బ్రహ్మాచారి, 10 వ వార్డు మెంబర్ సుజాత, పామిరెడ్డిపల్లిలో పెద్దమందడి ఎంపిపి టి.రఘుప్రసాద్, సర్పంచ్ పి.సిద్ధయ్య, ఎంపిటిసి ఇందిరమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ యాదయ్య, దేవరకద్ర మండల ప్రత్యేక అధికారి, జిల్లా అల్పసంఖ్యా గవర్గాల సంక్షేమ అధికారి రవీంద్రనాథ్, స్థానిక సర్పంచ్ కృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

## - పేట ఎమ్మెల్యే డా.పర్ణిక రెడ్డి




**మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలనలో ఐదు గ్యారెంటీల పథకాలకు ప్రజల పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి అన్నారు, గురువారం మరికల్ మండల కేంద్రంలో తాసిల్దార్ సునీత ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐదు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలకు అమలు చేయడానికి అర్హులైన వారిచే మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి పథకం ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకం, కరువులైన వాడితే అధికారులు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు అంగన్వాడీ టీచర్లు ప్రజాప్రతినిధులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గాడిలో పడింది : జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** గత పదేళ్లుగా ప్రజలకు సరైన సంక్షేమ ఫలాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు ప్రజా పాలన గాడిలో పడిందని ఇక నిరుపేద సామాన్య ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టిన ప్రజల కోసం ప్రభుత్వం గ్రామాలకి తరలివచ్చిందని అధికారులను ప్రజా ప్రతినిధులను గ్రామాలకు పంపించి వారి సమస్యలు తీర్చేందుకు ఐదు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు ఊరికి వచ్చామని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ప్రజల ముందుకు వచ్చామని ప్రజలు ఎవరు భయపడకుండా అందరూ అర్హులకు లబ్ధి చేకూరే విధంగా పథకాలు అందుతాయని అన్నారు. గత పది ఏళ్ల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఇకపై వారికి నచ్చిన విధంగానే పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజలు రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తరహాలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఆయనను మించిపోతారని ఆయన అన్నారు. తాము ప్రజా ప్రతినిధులము అయినప్పటికీ మీ బిడ్డలాంటి వారిమని మీ అన్నల్లాగా, తమ్ముడిలాగా అందరిని ఆదరిస్తామని అన్నారు. కాగా ఖానాపూర్ గ్రామంలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉండగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సాయంత్రం 6 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చారు. దీంతో మహిళా లబ్ధిదారులు కాసేపు ఇబ్బందులకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, పలువురు అధికారులు ఉన్నారు.

## చక్రాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ



**మూసాపేట్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే జి మాదుసూదన్ రెడ్డి ప్రజలకు సేవకుల పనిచేయడం కోసం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ప్రజా పాలన కార్యక్రమానికి మండల ఎంపీడీవో స్వరూప ఎంపీవో సరోజ వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ శైలజ స్పెషల్ ఆఫీసర్ ఏఈ శశాంక్ గ్రామ సెక్రెటరీ కార్తిక్ సమక్షంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏవో రాజేందర్రెడ్డి దరఖాస్తుదారులతో మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరించే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, జత చేయాలని రేషన్ కార్డ్ లేకపోయినా దరఖాస్తులు చేయవచ్చని ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుతం సేకరించిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చక్రాపూర్‌లో 86 దరఖాస్తులు శృతి తాండ 57 దరఖాస్తులను సేకరించామని అన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ ప్రజా వైద్యాధికారి షబానా బేగం, మహిళా సంఘ అధికారులు, వేముల గ్రామ సెక్రెటరీ సతీష్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రఘు రాములు, గడ్డమిది చేనకేశవులు, జి.ఆంజనేయులు, ఉప్పారి రమేష్, జి బ్రమయ, నగేష్, బోయ విష్ణు, పాల్గొన్నారు.

## నేడు 7వ వార్డులో ప్రజా పాలన : మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రెండవ రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో అక్బర్ పేట కాలంలోని మట్టం దగ్గర ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు ఆ కాలంలో ఉన్న ప్రజలు అక్కడ ఏర్పాటు చేసే సమావేశంలో వారి వారికి సంబంధించిన ఆరు గ్యారెంటీలలో ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క పేద వారు నేడు ఏర్పాటు చేసే ప్రజా పాలనలో వారికి అందించిన దరఖాస్తు ఫారంలో నమోదు చేసుకొని అక్కడికి వచ్చే అధికారులకు అందజేయాలని కమిషనర్ కోరారు. అక్బర్ పేట కాలానికి చెందిన ప్రజలు మీ యొక్క దరఖాస్తులు ప్రజలకు అందించిన ఫారములలో వారికి సంబంధించిన అవసరాలకు దృష్టిలో ఉంచుకొని నమోదు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలనను ఉపయోగించుకోవాలని కమిషనర్ కోరారు. మొదటిరోజు 9వ వార్డులో ఇమాంపురంలోని 100 దరఖాస్తులు న్యూ ఫ్లాట్స్ లోని 172 దరఖాస్తులు రావడం జరిగిందని కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా అలంపూర్ మండల పరిధిలోని కాశీపురం గ్రామంలో 381 దరఖాస్తులు, జిల్లెల్ పాడు గ్రామంలో 94 దరఖాస్తులు రావడం జరిగిందని ఎంపీడీవో గోవిందరావు తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన మండల జడ్పిటిసి కెవిన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంతో పాటు ఉల్లంపల్లి రంగాపూర్ రంగాపూర్ తాండ గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున లబ్ధిదారులు తమ దరఖాస్తులను అధికారులకు అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు తమదరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కెవిన్ రెడ్డి రంగాపూర్ రంగాపూర్ దేవుని తండా గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొనుటతోపాటు సంబంధిత అధికారులు ప్రజల నుండి స్వీకరిస్తున్న దరఖాస్తుల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి డిప్యూటీతాసిల్దార్ వెంకటరమణ ఎంపీడీవో విజయభాస్కర్ ఎంపీ ఓ కృష్ణ ఎంఈఓ శంకర్ నాయక్ పంచాయతీరాజ్ ఏఈ మణిపాల్ ఎలక్ట్రిసిటీ ఏఈ మేఘనాథ్ ఏపిఎం చంద్రయ్య సర్పంచులు అక్కి లావణ్య ఝాన్సీ తార ఉప సర్పంచ్ నర్మదా జనార్ధన్ వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించిన అధికారులు



**నర్వ మేజర్‌న్యూస్:** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం నర్వ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ దగ్గర అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. అలాగే నర్వ గ్రామపంచాయతీలో ప్రజలు ఎవ్వరు ఇబ్బందులు పడకుండా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుధాకర్, ఎమ్మార్వో మల్లారెడ్డి తెలిపారు. ఒకే రోజుతో కాకుండా జనవరి 6 తారీకు వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రజలు ఆందోళన చెందే అవసరం లేదని అధికారులు తెలిపారు. అదేవిధంగా నర్వ గ్రామపంచాయతీ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ విధానాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దరఖాస్తులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు శెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, గ్రామ సర్పంచ్ పెద్దింటి సంధ్య ఆంజనేయులు, ఉప సర్పంచ్ వై నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## పంట మార్పిడితో అధిక దిగుబడి పొందవచ్చు



**మూసాపేట్ మెజర్ న్యూస్ :** మండలంలోని జానంపేట గ్రామంలో గురువారం రైతుల పంటపొలాలను ఏరువాక కేంద్రం (డాట్ సీ సెంటర్ కోర్డినేటర్ భరత్ భూషణ్రావ్ జానంపేట క్లస్టర్ ఏఈవో శివలీల గ్రామ రైతుల పంట పొలాలను పరిశీలించారు నువ్వుల రకం %ఎం%-2454 పత్తి తరువాత బీడుగా ఉంచకుండా ఈ నువ్వుల రకాన్ని వేసుకున్నాట్లైయితే అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఎకరానికి రెండున్నర కిలోల విత్తనాన్ని ఇసుకలో కలిపి చల్లుకోవలసిందిగా సూచించారు. ఈ పంట 80-90 రోజుల కాల పరిమితి కలిగి నాలుగున్నర క్వింటల్ దిగుబడి నిచ్చును. దీనిని జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 లోపల వితుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. విత్తన శుద్ధిగా 3 %స్త్రతీ% మంకోజెబ్ మరియు రసం పీల్చు పురుగుల నివారణకు ఇమిడాక్లోఫ్రిడ్ 2 %ఎశ్రీ/ నెస్త్ర% విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోని పొలాలలో చల్లుకోవాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో రైతు శ్రీనివాస్ రెడ్డి మహిళాలు, రైతులు పాల్గొన్నారు.

## బండ లాగుడు పోటీ ప్రదేశంలో 144 సెక్షన్

**గద్వాల మేజర్న్యూస్:** మల్దకల్ మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించే బండ లాగుడు పోటీ ప్రదేశంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రితి రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని ఎస్పీ కోరారు. జాతర ప్రదేశం లో ఎలాంటి ఆంక్షలు ఉండవని, ప్రజలు యదావిధిగా తమ పనులు చేసుకోవచ్చు అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు కూడా బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశానికి వెళ్లకుండా, అక్కడ గుమికూడ కుండ పోలీస్ వారి సూచనలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## పట్టుదలతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

### - సంస్కార భారతి సభ్యులు గోనెల రాధాకృష్ణ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** చిన్న వయస్సు నుంచే విద్యార్థిని విద్యార్థులు పట్టుదల, కృషి, కార్యాచరణతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సంస్కార భారతి సభ్యులు గోనెల రాధాకృష్ణ అన్నారు. గురువారం రంగారెడ్డిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి ర్యాంక్ కోసం వంద సూత్రాల పుస్తకాన్ని విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గోనెల రాధాకృష్ణ మాట్లాడుతూ యండమూరి వీరేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకు కోసం 100 సూత్రాల పుస్తకాన్ని సంస్కార భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు సంస్కారంతో పాటు కళారంగాల్లో విద్యార్థినీ విద్యార్థులు చిత్రకళ ప్రతిభ నిరూపించుకున్న వారికి ప్రశంసా పత్రం సంస్కారభారతి ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం పుష్పలత, లక్ష్మి, శ్రీధర్, శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఆరు గ్యారేంటీలు, దరఖాస్తులను అధికారులకు ఇవ్వాలి : తహశీల్దార్ లక్ష్మీదేవి



**రేవల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న ఆరు గ్యారేంటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం ప్రారంభించింది, గురువారం రోజున శానాయిపల్లి గ్రామంలో ప్రారంభోత్సవం చేస్తూ రేవల్లి తహశీల్దార్ లక్ష్మీదేవి తెలిపారు, ధరకాస్తు దారుడు తమ దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డులు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు జత చేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ దేశ్య నాయక్ అధ్వర్యంలో నిర్వహించారు, గ్రామంలో 169 దరఖాస్తులకు గను 155 మంది గ్రామస్తులు దరఖాస్తులు ఇవ్వటం జరిగింది అని తెలిపారు. ఇందులో గ్రామ సర్పంచ్ లక్ష్మి వెంకటస్వామి, మండల ఎంపీఒ భవాని,ఎస్ఐ శివకుమార్,విద్యుత్ ఏ యి శ్రీశైలం, రాము, కానిస్టేబుల్ జగదీశ్, తదితర అధికారులు గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు, పర్వతాలు, కరుణాకర్ రెడ్డి, సుల్తాన్ అలి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకోవాలి : జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి





**గద్వాల మేజర్ న్యూస్ :** పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు తాము పొందే జీతాలతో కుటుంబ భవిష్యత్, పిల్ల చదువులకు కోరకు కొంత జీతం ను ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకొని సేవింగ్, ఇన్వెస్ట్మెంట్ కుడా చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి పోలీస్ సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హల్ నందు కార్యాలయ సిబ్బందికి, సాయుధ దళ సిబ్బందికి ఎస్బిఐ చీఫ్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ తో ఫైనాన్షియల్ ప్లానింగ్ మీద సేవింగ్, ఇన్వెస్ట్మెంట్ గురించి అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు ఎస్బిఐ బ్యాంక్ లో శాలరీ అకౌంట్ ఉండడం ద్వారా పోలీస్ శాలరీ పాక్యేజీ అకౌంట్ ద్వారా పొందే బెనిఫిట్స్ గురించి సిబ్బందికి తెలియజేశారు. వచ్చిన జీతాలలో కొంత అమౌంట్ ను సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్, పబ్లిక్ ప్రోవైడెంట్ ఫండ్స్ లలో ఇన్వెస్ట్మెంట్ చేయటం ద్వారా పొందే ప్రయోజనాల గురించి, పిల్లల చదువులకు, భవిష్యత్ కు ఉపయోగపడే సుకన్య సమృద్ధి యోజన స్కీమ్, స్మార్ట్ స్కాలర్ ఇన్వెస్ట్మెంట్ గురించీ అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ పిల్లల భవిష్యత్ ను, రాబోయే రోజులలో ఖర్చులను దృష్టిలో ఉంచుకుని తమకు వచ్చే జీతాలతో కొంత అమౌంట్ ను ఫైనాన్సియల్ ప్లానింగ్ చేసుకొని ఇన్వెస్ట్మెంట్ చేసుకోవడం ద్వారా తమ కుటుంబాలు భవిష్యత్ లో ఆర్థిక సమస్యల రాకుండా అధిగమించవచ్చని, అందుకు ఎస్బిఐ వారు పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా మంచి బెనిఫిట్స్ ను అందిస్తున్నారని పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వేంకటేశ్వర్లు, సాయుధ దళ డిఎస్పీ ఇమ్మనియోల్, కార్యాలయ ఏ. ఓ సతీష్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ అనిల్ రాజు, బ్రాంచ్ మేనేజర్ ఎండీ బాబా, సాయుధ దళ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ - డాక్టర్ సాధన, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్



**రాజాపూర్ మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనరల్ హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, డాక్టర్ సాధన, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ కోరారు. గురువారం రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్, ఖానాపూర్ గ్రామాల్లో జనరల్ హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు డాక్టర్ సాధన, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులలో ప్రజలకు బీపీ, షుగర్ చెక్ చేస్తామని, అవసరమైన వారికి మందులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కోసమై ఆబా కార్డు జనరేట్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాలు ఎక్కడ జరిగితే అక్కడ హెల్త్ క్యాంపులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరుమలాపూర్, ఖానాపూర్ గ్రామాల్లో హెల్త్ క్యాంపులను నిర్వహించినట్లు వారు తెలిపారు. హెల్త్ క్యాంపులో చెక్ చేసుకున్న వారికి ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ చేతుల మీదుగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్తో పాటు ముదిరెడ్డిపల్లి ఎంపీటీసీ సభ్యులు శేఖర్ గౌడ్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొదటిరోజు 350 దరఖాస్తులు





**పానగల్ (మేజర్ న్యూస్) :** పానగల్ మండలంలోని అన్నారం, అన్నారం తాండ, దొండాయిపల్లి, బహదూర్ గూడెం, బండపల్లి, శాఖాపూర్ తండాలలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సదస్సులో ప్రజల నుంచి 350 దరఖాస్తులు అందాయని ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురాం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ అమలులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి 6 గ్యారంటీలను అమలుపరిచేందుకు గ్రామాలలో వారం రోజులపాటు గ్రామసభలు నిర్వహించి గ్రామ సభలలో ప్రజల ద్వారా దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడంతో ప్రజలు దరఖాస్తులు చేసుకునేందుకు క్యూకట్టారు. గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని రెహమాన్, తహసిల్దార్ రామ్ బాయి ఎంపీడీవో రఘురాం ఎంఈఓ లక్ష్మణ్ నాయక్లు పర్యవేక్షించారు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) తిరుపతి రావు ఆదేశించారు. మండల పరిధిలోని బహదూర్ గూడెం అన్నారం గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలను ఆయన సందర్శించారు. మండల ప్రత్యేకఅధికారి రెహమాన్, ఎంపీడీవో రఘురాం, తాహసిల్దార్ రాంబాయిలకు పలు సూచనలు చేశారు. దరఖాస్తు ఫారాలు నింపటానికి రాని ప్రజలకు సైతం సహాయం అందించాలని సూచించారు.

## విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలి : కానిస్టేబుల్ సురేందర్ గౌడ్



**నర్వ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నర్వ మండలంలోని ఉందే కోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు మహిళల పై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు, పౌరుల హక్కులు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదవాలని నాలెడ్జ్ పెంచుకోవాలని బుక్స్ చదవడం వల్ల నాలెడ్జ్ పెరుగుతుందని తెలిపారు. అలాగే తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరకదారోడ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లతో ఎక్కువగా ఉపయోగిస్తున్నారని వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగుతున్నాయని కావున విద్యార్థి దశలో సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్రమోత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్ తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రజలందరు అభయహస్తం కోసం దరఖాస్తు చేసుకోవలి : ఎంపీపీసుదర్శన్, జడ్పీటీసీ శశి రేఖ



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన అభయహస్తం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన ఎంపీపీ బరిగెల సుదర్శన్, జడ్పీటీసీ శశి రేఖ బాలు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో హార్హులైన ప్రతిఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ తహసిల్దార్ రాజు నాయక్. ఆర్ఐ రామాంజనేయులు. మహిళా సంఘం అధ్యక్షురాలు యాదమ్మ. సరిత. దేవమణి. సఫియా. స్థానిక ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ, జడ్పిటిస



**కోయిలకొండ మేజర్న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ శశికళభీంరెడ్డి, జడ్పిటిసి విజయం భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజలనుండి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. తాహశీల్దార్ భరత్‌గౌడ్, సర్పంచ్ కృష్ణయ్య, ఎంపీటీసీ రోజా జగన్ గౌడ్, మండల కోఆప్షన్ నెంబర్ ఖాజా, ఉప సర్పంచ్ ఖాజానవాజ్, నాగరాజ్, రామస్వామి, గౌస్, మనోజ్‌కుమార్, దస్తు,విక్రమ్‌గౌడ్,మాణిక్యం, పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ ప్రజలందరూ పాల్గొనాలి : రేవల్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రేవల్లీ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు పరుస్తామని ఆరుగారింట్లో పథకాన్ని గురువారం ప్రారంభం చేయడం జరిగింది అందులో భాగంగా మండల ప్రజలు ఆయా గ్రామాల్లో జరిగిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు విరివిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఆధ్యక్షుడు వాడల పర్వతాలు, ఉమ్మడి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం పర్వతాలు, కరుణాకర్ రెడ్డి, సుల్తాన్ అలీ, రాంచందర్ శాంతయ్య, సురేష్ గౌడ్, తిరుపతయ్య ,కిల్లే బిరయ్య ,పరుష రాములు, మల్లేష్, వెంకట్ స్వామి, రాములు పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్‌లో ప్రజా పాలన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని నసురుళ్ళబాద్ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి చక్కని స్పందన వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6గ్యారేంటి సంక్షేమ పథకాల కొరకు స్థానిక ప్రజల నుండి దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, స్పెషల్ ఆఫీసర్ ఇన్చార్జి ఎండిఓ వెంకటప్రసాద్, ఏ ఈ జవహర్ బాబు, ఏపిఓ విజయ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి బాలరాజు ఈ దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నిజాం, బుజ్జయ్య, వెంకటేష్, మున్వర్, రాఘవేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారులోని నగదు చోరీ

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో నిలిపించిన కారులోని నగదు గురువారం మధ్యాహ్నం చోరీకి గురి అయింది వివరాల్లోకి వెళితే బిజినపల్లి మండలం నందివడ్డమాన్ గ్రామానికి చెందిన చిదిరె శంకర్ పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ నుంచి ఒక్క లక్ష యాభై వేల రూపాయల నగదును డ్రా చేసి కారులో ఉంచి బస్టాండ్ ప్రాంగణంలోని టీ హొటల్ ముందు టీ తాగేందుకు బస్టాండ్ లో కార్ నిలిపాడు తిరిగి వచ్చి చూడగా ముందుడోరు అద్దాన్ని పగలగొట్టి నగదును దోచుకెళ్ళినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వాల్మీకి ఆశయ సాధనలో భాగస్వాములం అవుదాం

### - వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి





**ఊర్కొండ, మేజర్ న్యూస్:** వాల్మీకి మహర్షి ఆశయ సాధనలో భాగస్వాములము అవుదామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాచాలపల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవియని అన్నారు. అదేవిధంగా రామాయణాన్ని రాసిన గొప్ప మహనీయులని, సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తించడం జరిగినదనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, విరస్వామి, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గోపినాయక్, రమేష్ నాయక్, జంగయ్య, శ్రీధర్ రెడ్డి, గోపాల్, మనోహర్ రెడ్డి, నర్సిహ్మాలు ఉన్నారు. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ : మండలం లోని రాచాల పల్లి గ్రామంలో పలు గ్రామాలకు చెందిన 36 కల్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా ఈ గ్రామంలోనే పల్లె దవాఖాన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకిష్టన్న, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ వో భీమా నాయక్, పర్యవేక్షకులు ప్రసాద్, సర్పంచులు ద్యాప నిఖిల్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, వీరెడ్డి పర్వత రెడ్డి, విజయమ్మ, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

### - ఆరు గ్యారెంటీల గురించి వివరించి, లబ్ధిదారుల అప్లికేషన్ ఫారం స్వయంగా నింపిన ఎమ్మెల్యే







**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలకు 6 గ్యారంటీల అమలే లక్ష్యంగా ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, పార్టీలకు అతీతంగా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అర్హులకు అందిస్తామన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరించే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, జత చేయాలని రేషన్ కార్డ్ లేకపోయినా దరఖాస్తులు చేయవచ్చని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు పథకాల లబ్ధి కోసం ప్రభుత్వ కార్యాలయాలు మీ సేవలు అధికారుల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి రూపాయి ఖర్చు లేకుండా అప్లికేషన్లు తీసుకుంటుందని అప్లికేషన్ల ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. అనంతరం స్వయంగా లబ్ధిదారుల అప్లికేషన్ ఫారం నింపి అప్లికేషన్ల గురించి ప్రజలకు కూలంకశంగా వివరించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్ నీలి నరసింహులు, దేవరకద్ర జడ్పిటిసి సభ్యురాలు అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత, ఎంపీటీసీ క్రిష్టన్న, కౌకుంట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టీపిసిసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల తహసిల్దార్ ఎల్లయ్య, స్పెషల్ ఆఫీసర్లు, డి ఆర్ డి ఓ ఆఫీసర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బంది, మరియు కౌకుంట్ల మండల ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్ ఆదేశించారు. గురువారం నుండి జిల్లాలో ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. పెబ్బేరు మండలం పెంచికల్ పాడు, బూడిదపాడు గ్రామాలను సందర్శించిన అదనపు కలెక్టర్ అక్కడ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ప్రజలకు తాగునీరు, కుర్చీలు తదితర ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. అభయ హస్తం గ్యారంటీల ప్రింటెడ్ ప్రోఫార్మా లేకుంటే జిరాక్స్ ఫారాలను సైతం స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ లో సైతం ఫారాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని ప్రింట్ తీసుకోవచ్చు అన్నారు. జనవరి, 6వ తేది వరకు గడువు ఉన్నందున అర్హులైన లబ్దిదారులు అందరూ దరఖాస్తు చేసుకునే విధంగా గ్రామంలో రోజు టామ్ టామ్ చేయించాలని పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. పెంచికలపాడు, బూడిద పాడు గ్రామాల్లో ప్రజాపాలన ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత వచ్చిన మొత్తం దరఖాస్తు వివరాలు స్ప్రెడ్ షీట్ లో నింపి పంపాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు తహశీల్దార్ లక్ష్మి, ఆర్. డబ్ల్యు ఎస్. ఈ మేఘా రెడ్డి, ఇతర అధికారులు అదనపు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

# అభయ హస్తం గ్యారంటీలకు శ్రీకారం



**తిమ్మాజిపేట మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 6 గ్యారంటీలకు సంబంధించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో వివిధ గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిమ్మాజిపేట గుమ్మకొండ గోరిట చేగుంట గ్రామాలలో ఉన్న గ్రామ పంచాయతీల దగ్గర ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. మొదటి రోజు 789 దరఖాస్తులు రాగా ఇందులో మహాలక్ష్మి దరఖాస్తులు 733, గృహలక్ష్మికి 692, చేయూత 167, రైతు భరోసా 524, గ్రీవెన్స్ 212, దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో కరుణాశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి ఎంపిటిసి నీలావతి తాసిల్దార్ మోహన్ ఎంఈఓ శ్రీనివాసులు వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఎంపీఓ బ్రహ్మాచారి తదితరులు ఉన్నారు.

# దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

## - రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

**పానగల్ మేజర్‌న్యూస్:** భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించిన దత్త కాం(గ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.



గురువారం మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి నాగపూర్ నుంచి మీడియాతో ఫోన్ లో మాట్లాడారు. భారతదేశం ప్రపంచ దేశాల్లో సగర్వంగా నిలబడింది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి సాహసోపేత నిర్ణయాల వలనేనని చెప్పక తప్పదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని, మతతత్వ శక్తుల చేతిలో దేశం బంధీగా మారిందని రాజ్యాంగాన్ని సైతం లెక్కచేయకుండా దేశంలో అలజడి సృష్టించేందుకు బిజెపి ప్రభుత్వం అడుగడుగునా కుట్రలు చేస్తున్నదని జూపల్లి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో సోనియా గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు, పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు కష్టపడి పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణం లో ఒకటవ వార్డ్ పట్టణ బిఆర్ ఎస్ నాయకులు పసుల విష్ణువర్ధన్ రెడ్డి వినాయక నగర్ లో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు వస్తాయని పదిమంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ చేశారు.



# ప్రోత్సాహక బహుమతులను అందించిన ఎమ్మెల్యే

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు గురువారం రోజు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలోని రైతు వేదికలో డి.ఎస్.సి.డి.ఓ శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహ ప్రోసాహ బహుమతులను అందజేయడం ఎంతో అదృష్టం అన్నారు. ఇద్దరు కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ఒక్కొక్కరికి రూ రెండు లక్షల 50 వేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. స్వాతి భర్త మల్తకల్ దంపతులకు, పావని భర్త చరణ్, దంపతులకు ఈ నిధులను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ బాలికల ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఎం సుజాత వివిధ హాస్టల్లో వార్డెన్ లో తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గురువారం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.



చెక్కుల పంపిణీ కార్యక్రమం తహసిల్దార్ ఎల్లయ్య మరియు అధికారుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్ నీలి నరసింహులు, దేవరకద్ర జెడ్పిటిసి సభ్యురాలు గాండ్ల అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సభ్యురాలు తుమ్మల సుజాత, ఎంపీటీసీ కిష్టన్న, కౌకుంట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ,మరియు కౌకుంట్ల మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలకు షూటింగ్ బాల్ ఎంపికలు : విశ్రాంత పిఈటి బి.గోపాలం

**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు ఈనెల 29న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో ఉదయం 10 గంటలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సీనియర్ పురుషులకు ,మహిళలకు మరియు జూనియర్స్ బాలబాలికలకు షూటింగ్ బాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్, బి.గోపాలం గురువారము ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ ,గద్వాల్ షూటింగ్ బాల్ క్రీడల్లో ఆసక్తిగల క్రీడాకారులు, క్రీడాకారిణులు బోనఫైడ్ ,ఆధార్ కార్డ్ జిరాక్స్ తో హాజరు కావాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. జిల్లాస్థాయి క్రీడల్లో క్రీడా నైపుణ్యతను ,క్రీడా ప్రతిభను చాటిన మహిళ లను,పురుషులను, బాల బాలికలను ఎంపిక చేసి ఈనెల 31న మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ లో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలకు పంపుతామని షూటింగ్ బాల్ క్రీడలలో జూనియర్స్ బాల బాలికలు 2006-04-01 తర్వాత జన్మించిన వారు అర్హులు అని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో ఎంపికైన క్రీడాకారులను జనవరి 12 ,13 తేదీలలో విజయవాడలో జరిగే సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు పంపుతామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, బి. గోపాలం, సి. అబ్రేస్, ఎస్. రమేష్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ శ్రీనివాసులు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** గురువారం రోజు ప్రారంభమైన ప్రజాపాలనను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా అదన కలెక్టర్ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. అల్లంపూర్ మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో ప్రారంభమైన ఇమాంపురం న్యూ ప్లాట్స్ కాలనీలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటున్న సందర్భంగా అదనపు కలెక్టర్ పరిశీలించారు. మున్సిపాలిటీలోని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ప్రజా పాలనలో భాగంగా అక్కడ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బందిని పరిశీలించి కమిషనర్ను ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఎవరికైనా ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ సిబ్బందిని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. అలాగే ఉండవల్లి మండలంలోని బైరాపురం గ్రామంలో అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో కలిసి అదనపు కలెక్టర్ లబ్ధిదారులకు సంబంధించిన దరఖాస్తులనుప్రజా పాలనలో భాగంగా వారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ అహ్మద్ నారాయణ మద్దిలేటి రామాంజనేయులు మున్సిపల్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన మున్సిపల్ అధికారులు

**అయిజ మేజర్ న్యూస్ :** అధికారులు, చైర్మన్ దేవన్న కమిషనర్ నిత్యానంద్ కౌన్సిలర్ శిక్షావలి ఆచారిలు తమ తమ వార్డులలో ప్రారంభించారు. 16వ వార్డులో చైర్మన్ చిన్నదేవన్న మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తులను ప్రారంభించి స్వీకరిస్తున్నామనిరు. 19వ వార్డులో శిక్షావల్లి ఆచారి ఎలాంటి దరఖాస్తు రుసుము లేకుండా ఉచితంగా పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు కల్పిస్తుందని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే మిగతా వార్డు సభ్యులు 11వ వార్డు కౌన్సిలర్ ఉప్పరి విజయలక్ష్మి, 1వ వార్డ్ కౌన్సిలర్ తెలుగు సువర్ణ, 6వ వార్డు కౌన్సిలర్ కే ఆంజనేయులు, 13వ వార్డు కౌన్సిలర్ పూజారి వెంకటేష్ మూడవ వార్డు కౌన్సిలర్ గిత్తల దేవరాజు ఇలా పలువురు వారి వారి వార్డులలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ప్రజా పాలనకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు చెప్పుకొచ్చారు. ప్రజాప్రతినిధులు మున్సిపాలిటీ కమిషనర్ ఎస్ నిత్యానంద్, ఉప్పరి చందు, చాకలి హుస్సేన్ ,ఎండి ఖాజా, నేష సర్ల వెంకటేష్, ఉప్పరి బసవరాజు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వీరేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన

**కల్వకుర్తి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుంది. గురువారం ఆరు గ్యారెంటీల అమలు కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు కల్వకుర్తి మండలంలోని మార్చాల, తర్మికల్ గ్రామాలలో అధికారులు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మార్చాల నుండి 423, తర్నికల్ నుండి 293 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీవో పేర్కొన్నారు. దరఖాస్తులు ఇచ్చేందుకు ప్రజలు బారి సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో సిఐ ఆంజనేయులు, మార్చాల, తర్నికల్ గ్రామాల సర్పంచులు దేశం సునీత వెంకటరెడ్డి, పాండు గౌడు, ఎంపీ ఓ దేవేందర్, ఎంఈఓ బాసు నాయక్, విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీను నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు లింగం, రమేష్ , ప్రజలు తదితరులు ఉన్నారు.



# ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం

**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుడుతున్న సందర్భంగా ఫస్ట్ వార్డ్ వినాయకనగర్‌లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఒకటో వార్డు కౌన్సిలర్ శ్వేత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ యొక్క ఆరుగారంటీలు అప్లికేషన్ ఫారంలను తీసుకుంటారని కౌన్సిలర్ శ్వేత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిఆర్ఎస్ పట్టణ నాయకులు పసుల విష్ణువర్ధన్ రెడ్డి మరియు స్పెషల్ ఆఫీసర్స్ కాలనీవాసులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ధ్యేయంగా ఆరు పథకాలు

**ఇటిక్యాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఆరు పథకాల స్వీకరణనిర్వహించడం జరిగింది. ఈ యొక్క గ్రామసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి అభయహస్తం ఆరు గ్యారెంటీలను వివరిస్తూ మరియు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోగలరని వివరిస్తూ మరియు ప్రభుత్వ పథకాలలోని దరఖాస్తులు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల ఎమ్మార్వో నందిని మరియు సర్పంచ్ రవి స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్ పంచాయతీ సెక్రెటరీ గంగాధర్. కృష్ణ సాగర్. నాగరాజ్. గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# రైతులు పంటలకు డ్రోన్ ద్వారా పిచికారి చేసుకోవాలి : ఎంపీపీ, జెడ్పిటిసి

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతులు వివిధ రకాల పంటలకు డ్రోన్ పద్ధతి ద్వారా మందులు పిచికారి చేసుకోవాలని ఎంపీపీ శశికళ భీం రెడ్డి, జెడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలో ఉన్నారాంపూర్ గ్రామపంచాయతీలో వికాసి భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను మొబైల్ వ్యాన్ ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డ్రోన్ న్ ద్వారా పిచికారి చేయడం వలన మందులు తక్కువ ఖర్చుతో ఆదా అవుతుందని సూచించారు. రైతులకు డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసే విధానం ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంపాల్, సర్పంచ్ రాములు, ఎంపీటీసీ రవి కిరణ్, ఉప సర్పంచ్ శివారెడ్డి, ఏ ఈ ఓ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ జెండా పేదలందరికీ అండగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణం లోని కొత్త బస్టాండ్ దగ్గర ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, పట్టణ కౌన్సిలర్లు బ్రహ్మం,చీర్ల సత్యం సాగర్,విభూది నారాయణ, మధు సుజాత, వెంకటేష్, లక్ష్మీ, రవియాదవ్, లక్కాకుల సతీష్ కుమార్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు శంకర ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, నాగవరం మధుగౌడ్, మాజీ కౌన్సిలర్ జీజే శ్రీనివాసులు, వెంకటేశ్వర్ రెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి ,కోట్ల రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడాల శ్రీనివాసులు, చిదంబర్ రెడ్డి, ఈదన్న యాదవ్ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో 49 ఏళ్ల అధికారంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందించిందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి,ఈదన్న యాదవ్, రాజు,నరేందర్ గౌడ్,కిరణ్ కుమార్ గౌడ్, రామస్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు.

**మూసాపేట్ మేజర్ న్యూస్** మండలంలోని మూసాపేట్, వేముల, చక్రాపూర్, కొమిరెడ్డిపల్లి, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు నిజాలాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ గోవర్ధన్, రామచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పడింది కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే. ఈ కార్యక్రమంలో,%జూ% మురళి, %ఎ% నారాయణ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** ఇస్రంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాఘవేందర్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య, సలాం రాకేష్ ,మాజీ సర్పంచ్ రసూల్, జాంగిర్, వెంకటేష్, రాములు, మలంగ్, రాజ్ మహమ్మద్, నాగరాజు ,రాములు, తిరుపతయ్య, కొండన్న, గొల్ల రాములు, ఆంజనేయులు, కృష్ణయ్య ,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌకుంట్ల మండల కేంద్రంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై, జెండా ఆవిష్కరించిన దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, కౌకుంట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



























**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో బాగంగా ఈరోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు బి రాములు యాదవ్, పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ఉపాధ్యక్షులు బి విష్ణు , కబలాపూర్ ఎంపిటిసి ఎల్ల స్వామి మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి రాములు యాదవ్, రామచంద్ర, నగరాల నరేందర్ రెడ్డి, షేర్ పల్లి వెంకటేష్,వెంకటాపూర్ శంకర్ నాయుడు, శ్రీరంగాపూర్ రామరాజు, షేర్ పల్లి ఈశ్వర్ కృష్ణ గ్రామ అధ్యక్షుడు రాములు. చింతలయ్య. శీను. బిండెల నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఆయనతోపాటు పార్టీ నాయకులు కేశవులు శ్రీశైలం ఎండి సుల్తాన్ అలీ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు గఫూర్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పండ్లు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ జంగయ్య పిట్టల రమేష్ దశరథం గెలవయ్య యాదయ్య రఫీ ఎలేటి జంగయ్య సైదులు మల్లేష్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారంఅ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో పానగల్ మండలంలోని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒకరికి పథకాలు అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కేతపల్లి రవి మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ సాగర్, జయరాములు సాగర్, ముంతా భాస్కర్ యాదవ్, పుల్లారావు, బ్రహ్మయ్య, వహిద్ వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకీ వెంకటేష్ ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు బాల పేరు నాయకులు శేఖర్ మేస్త్రి బాలయ్య వాడి దగ్గర వెంకటయ్య నరేందర్ జగన్ బాలయ్య బుచ్చన్న నాయక్ ఉప్పరి యాదగిరి మెకానిక్ శంకర్ కొంపల్లి కృష్ణయ్య మేస్త్రి శివ వెంకట్ రాములు గంటా వెంకట్ రెడ్డి ప్రేమ్ కుమార్ తదితరులున్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గురువారం కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని తాండ్ర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం తాండ్ర గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకులు కాయితీ ఆశదీప్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి , మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పంబల సుధాకర్, జిల్లెల్ల రాములు, భాస్కర్ రెడ్డి, రేష్మ, హొటల్ శ్రీను, గోరటి జంగయ్య, గోరటి శ్రీను, దామోదర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, నాని యాదవ్, అశోక్, బాలకిష్టయ్య, అల్లాజీ,సందీప్, హరీష్, ఆంజనేయులు, రామస్వామి, అరుణ్, మల్లేష్, బండి సుదర్శన్, రమేష్, మహేష్, శ్రీకాంత్, భాను, ఉన్నారు.

**ఉప్పునుంతల,మేజర్ న్యూస్ :** అచ్చంపేట శాసనసభ్యులు అచ్చంపేట డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు కట్టఅనంత రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ కాలనిలో జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలోబీసీ సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, %×చీఖజ% అధ్యక్షులు రాంచంద్రయ్య,సింగిల్ విండో డైరెక్ట్ శ్రీను వాసులు,వార్డ్ మెంబర్స్ భాస్కర్, విరస్వామి, భాస్కర్,యువజన కాంగ్రెస్ నాయకులురాత్లావత్ కృష్ణ,శేఖర్ గౌడ్,గోవింద్ సింగ్, రమేష్, మత్రు, ఖాశిం, సీనియర్ నాయకులు కాదిరే జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి మరియు కార్యకర్తలు, ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు వావిళ్ళ రమేష్



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** రాష్ట్ర బిజెపి గురువారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఉప్పునుంతల మండల బిజెపి అధ్యక్షులు వావిళ్ళ రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన ,హైదరాబాద్ శ్లోకా కన్వెన్షన్ లో జరిగిన బీజేపీ రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొనడం జరిగిందని తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అన్ని సీట్లు కైవసం చేసుకుంటుందని దేశ్ కి నేత ప్రధానమంత్రి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని వారన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన అమిత్షా కేంద్ర హొంమంత్రి సదస్సులో పాల్గొన్న నాయకులకు వివిధ సందేహాలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

## ప్రజల చెంతకు సంక్షేమ పథకాల ఫలాలు : ఎంపీపీ లింగమ్మ



**లింగాల, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అమలు దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదల చెంతకు సంక్షేమ పథకాల ఫలాలు చేర్చడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన పథకానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ లింగమ్మ అన్నారు. గురువారం అంబటిపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రజాపాలన గ్రామసభలో 310 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవిశంకర్, సింగల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ,వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ జనార్ధన్, ఎంపీఓ కర్ణాకర్, ఎస్సై శ్రీనివాసులు, ఏవో నాగార్జున రెడ్డి, సిసి శంకర్, కాంగ్రెస్ నాయకులు అచ్యుత రెడ్డి, సాయి రెడ్డి, జగదీష్, లక్ష్మణ్ సాగర్ ,ప్రసాద్, లింగస్వామి ఇందిరమ్మ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసుకోవాలి

### - జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** 2023 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఈనెల 29 ఉదయం 10:30 గంటల లోగా ఎన్నికల సందర్భంగా వారు చేసిన ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించి, ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో అకౌంట్స్ తుది నిర్ధారణ చేసుకోవాలని శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నోడల్ అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలు, అకౌంట్లు సమర్పించని అభ్యర్థులు 6 సంవత్సరాల వరకు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించబడతారని, అందువల్ల జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తప్పనిసరిగా వారివారి ఖర్చుల వివరాలను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు. ఈ నెల 29 న నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు బేరా రామ్ చౌదరి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తారని, ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

## వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన,



అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, పట్టణంలోని జయప్రకాష్ నగర్, 7వార్డు, బాల్ రామ్ నగర్ లో దర ఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను నాయక్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కౌన్సిలర్లు హమ్లి హనుమ నాయక్, గోరటి శ్రీను, లక్ష్మీ రాంరెడ్డి, నాయకులు సతీష్, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పర్షపాకుల శేఖర్, సంతు యాదవ్, రాహుల్, బొమ్మ ఆంజనేయులు, దామోదర్ రెడ్డి, ఆయా కాలనీల ప్రజలు తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు : జిల్లా కలెక్టర్ రవి నాయక్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించడంతో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ కోరారు. ఈ కార్యక్రమం కింద లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మహబూబ్నగర్ మున్సిపల్ పరిధిలోని షా షాబ్ గుట్ట వద్ద ఉన్న తండాలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభకు హాజరయ్యారు. నూతన ప్రభుత్వం ఆయా పథకాల లబ్ధికి గాను ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నదని, అర్హులైన లబ్ధిదారులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లాలోని 17 మండలాలు, 3 మున్సిపల్ ప్రాంతాలలో 48 బృందాలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, మండలంలో ఉదయం ఒక గ్రామం, సాయంత్రం ఒక గ్రామం చొప్పున రోజుకు 2 గ్రామసభలు నిర్వహించి ప్రత్యేకంగా గ్యారంటీలకు కౌంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, ఇతర సమస్యల కు సంబంధించి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా పథకాల కింద లబ్ధి పొందేందుకు లబ్ధిదారుల దరఖాస్తులు నింపడంలో సహకరించేందుకుగాను మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో రిసోర్స్ పర్సన్లు, గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. అవసరమైతే దరఖాస్తులను నింపి ఇస్తున్నామని తెలిపారు. దరఖాస్తు స్వీకరించిన ప్రతి లబ్ధిదారుకు రశీదు ఇస్తున్నామని, ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ ఏదైనా కారణం చేత గ్రామసభ, వార్డు సభ నిర్వహించిన రోజు దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు జనవరి ఆరో తేదీ వరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారికి వారి దరఖాస్తులను సమర్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వార్డు సభ నిర్వహణ తీరును, ఆయా కౌంటర్లను, వార్డు సభకు హాజరైన ప్రజల దరఖాస్తులను, ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర్ ఆర్డిఓ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మెడికల్ అధికారి డాక్టర్ రఫీ, స్థానిక వార్డు కౌన్సిలర్ షబ్బీర్, తదితరులు ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** పేదల శ్రేయస్సుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంతో పాటు బోయిన్పల్లి గ్రామంలో పాల్గొన్నారు ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుంచి అధికారులతో కలిసి స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఏ సమస్య వచ్చిన వాటికి గ్రామస్థాయిలో పరిష్కారం దొరుకుతుందన్నారు ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ ఫిర్యాదులను అధికారులకు తెలియజేయాలని వారు కోరారు ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆ గ్యారంటీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు కులమత తేడా లేకుండా పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని పెన్షన్ లేని వారికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు అనంతరం ఆశా వర్కర్లు అదేవిధంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగయ్య ఎంపిటిసిలు మహ్మద్ గౌస్ నర్సింలు కాంతమ్మ రాజారెడ్డి శంకరయ్య తహసిల్దార్ రాజు నాయక్. ఆర్ ఐ రామాంజనేయులు. నాయకులు మల్లికార్జున్ రెడ్డి సాయిలు పర్వతాలు జహీర్ ఆయా గ్రామాలనుండి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాకు శాంతి కుమార్‌కు ఘనస్వాగతం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** హైద్రాబాద్‌లోని నొవాటేల్ హోటల్‌లో జరిగిన బిజెపి కోర్ కమిటీ సమావేశానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షాకు బిజెపి రాష్ట్ర కోషాధికారి బండారి శాంతి కుమార్ ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ సంస్థగత అంశాలపై ఆయన అమిత్‌షాకు వివరించారు. కోర్ కమిటి సమావేశానికి హాజరైన సందర్భంలో నొవాటేల్ హోటల్‌కి వెళ్ళి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ చెందిన బిజెపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పిఎసిస్ చేర్మెన్‌గా గూళ్ళ నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు





**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండలంలో దమ్ గాన్ పుర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చెర్మన్‌గా నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా ఈదే నెలలో అవిశ్వాసం పెట్టగా గురువారము రోజు నర్సింహులుకు 12 మంది మద్దతు తెలుపగా, చెర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు నాయకులు పాల్గొన్నారు, అదేవిధంగా, వివరాలకు వెళ్తే,తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కుటుంబానికి సొంత కుటుంబ సభ్యులు గా మెలిగినటువంటి మద్దూరు మండలం మొమినపూర్ కీ. శె జనార్ధన్ కుటుంబం గ్రామం మోమినపూర్ ఇప్పటి మన తెలంగాణ ముఖ్యమంత్రి అయినటువంటి ఏ రేవంత్ రెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా గత 14 సంవత్సరాల నుండి రేవంత్ రెడ్డి తెలంగాణ శాసన మండలి సభ్యుడుగ ఎమ్మెల్సీ అయినప్పటినుంచి సొంత కుటుంబ సభ్యులుగా వారితోనే రాజకియం ప్రస్థానం కొనసాగిస్తున్నారు. గతంలో ప్రతిపక్షం లో ఉన్నపుడు ఎన్నో రాజకీయ ఒత్తిడులు, ఎన్నో పోలీస్ కేసులు పెట్టినకూడా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కుటుంబాన్ని వదలకుండా వారితోనే రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. ఇపుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వారి కుటుంబం, గ్రామ ప్రజలు మరియు, మండల నాయకులు ప్రజలు కష్టాలు తిరినయి అనుకుంటున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

జోగులాంబ గద్వాలజిల్లా: వడ్డేపల్లి, రాజోలీ, మానవపాడు, ఉండవెల్లి, గట్టు, కేటిదొడ్డి, ధరూర్, మల్దకల్,
వనపర్తి జిల్లా : వనపర్తి టౌన్, రూరల్, కొత్తకోట, పెద్దమందడి, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757